వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025


### లంకమల అటవీ ప్రాంతంలో

# 12 శాసనాల నకళ్లు తయారీ

సిద్దవటం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



శ్రీలంకమల అటవీ ప్రాంతంలో భారత పురావస్తు సరేవక్షణ బృందం గురువారం 12 శాసనాల నకళ్లు తయారు చేసింది. భారతీయ పురావస్తు శాఖ డైరెక్టర్ డా.కానిపాడు మునిరత్నం రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మా బృందం రిజర్వుడు అటవీ ప్రాంతంలో పర్యటించడం ఇది మొదటి సారన్నారు. క్రీస్తు శకం 4వ శతాబ్దం నుంచి 8వ శతాబ్దం వరకు ఉన్న ఈ శాసనాలను ఇటీవల శ్రీలంకమల అభయారణ్యం అటవీ శాఖాధికారి బి.కళావతి కనుగొన్నారన్నారు. ఆమె ఈ విషయాలను భారత పురావస్తు దృష్టికి తీసుకెళ్లగా మా బృందం పర్యటించిందన్నారు. ఈ పర్యటనలో భాగంగా కళావతి కనుకున్న శాసనాలను మా బృందం పరిశీలించి వాటి నకళ్లను తయారు చేసి భద్రపరిచేందుకు సిద్ధం చేసుకున్నామని చెప్పారు.

### తవలం శివాలయంలో ఆకర్షించిన

# 500 రూపాయల నాణ్యం

నిమ్మనపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలం తవలం పంచాయతీ అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెడ్డివారి పల్లి గ్రామ నివాసి రమణ తవలం పంచాయతీ లోని కుమ్మరపల్లి కి చెందిన మల్లికార్జున కు 500 రూపాయలు నాన్యాన్ని విక్రయించాడు ఈ సన్నివేశాన్ని పలువురు ఆసక్తిగా గమనించారు. ఇది ప్రతిభా వార్త కంటపడడంతో ఫోటోలు తీయడం జరిగింది.



# త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలి

కడప ఫిబ్రవరి, 27: ప్రభాతవార్త

జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలని, గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి సమస్య రాకుండా నీటి వనరులను గుర్తించి శాశ్విత నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్ నందు త్రాగునీటి పై ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తుగా నే ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో నీటివనరులను గుర్తించి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శాస్విత, దీర్ఘకాలికంగా నీటి సమస్య పరిష్కారానికి ఇరిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులు సాంకేతిక పరగంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఎక్కడ కూడా నీటి సరఫరాకు ఇబ్బందులు ఉంటే వెంటనే బోర్లు, మోటార్లు, పైప్ మరమ్మతులు, తదితర మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నీటి సరఫరా సమయ వేళలను నిర్దేశించి నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఆయా పనులకు సంబంధించి వెంటనే ప్రతిపాదనలు చేసి సాంకేతిక పరమైన ప్రణాళికతో పనులు చేపట్టాలని అన్నారు. జిల్లాలో నీటి వనరులను గుర్తించి, అన్ని ప్రాజెక్టులలో నీరు ఎంత నిల్వ ఉందని, వేసవిలో నీరు కొరత లేకుండా సరిపోయేందుకు చర్యలు చేపట్టాలని, ప్రజలు ఎక్కడ కూడా నీరు లేదని చెప్పారన్నారు. అలాగే నీటిని పొదుపుగా వాడుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి పై ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ అధికారులు సమన్వయం తో పని చేసి జిల్లాలో నీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ ఈ ఏడుకొండలు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పొదుపుతో ఆర్థిక సాధికారత

పొదుపు చేసే వనిత సాధిస్తుంది ఘనత

మహిళలు నెలసరి బడ్జెట్‌ను ప్లాన్ చేసుకుని పొదుపు చేయండి

ఆర్.బి.ఐ నేతృత్వంలో జిల్లాలో ఆర్థిక పొదుపు వారోత్సవాలు

జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



రాయచోటి, ఫిబ్రవరి 27 ప్రభాత వార్త

ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బిఐ వారి "ఆర్థిక పొదుపు వారోత్సవాలు 2025" ప్రచార పోస్టర్లను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఒక్కొక్క అంశంతో ఫిబ్రవరి 24 నుంచి ప్రజల్లో అవగాహన కలిగే విధంగా ఆర్థిక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం అంశం "ఆర్థిక అక్షరాస్యత మహిళల శ్రేయస్సు". సమాజంలో మహిళల బహుముఖ పాత్రను పరిగణనలోకి తీసుకుని వారికి ఆర్థిక అక్షరాస్యతకు ప్రాధాన్యత ఇవ్వడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. పొదుపు చేసే వనిత... సాధిస్తుంది ఘనత అనే నినాదంతో.. ఫిబ్రవరి 24 నుంచి జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో రిస్క్ డైవర్సిఫికేషన్, బాధ్యతాయుతమైన రుణాలు తీసుకోవడం, మంచి క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడం మరియు గృహ బడ్జెట్ వంటి అంశాలు మరియు గృహిణులు, శ్రామిక మహిళలు మరియు మహిళా వ్యవస్థాపకులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కల్పిస్తారన్నారు. మహిళలు ఇంటి ముఖ్య అవసరాలను సరిగా గుర్తించాలి... అలాగే పొదుపు చేయాలన్నారు. తెలివిగా నడుచుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు. ఈ మేరకు ప్రతి బ్యాంకులో ఆర్థిక పొదుపు గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, మహిళా లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అలాగే డబ్బులను అనవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, అవసరానికి మాత్రమే ఖర్చు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో అవగాహన కల్పించడంతోపాటు పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. వీటన్నిటిపై ప్రజలు, ముఖ్యంగా మహిళలు అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని కలెక్టరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన రావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, సహాయ మేనేజర్ వన్నూరు భాష తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరి మహోత్సవం

కలకడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



ఏ దేవర ఎద్దులను ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

జరి మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది గురువారం వేకువజాము నండి సాయంత్రం 6 గంటలకు జరిగిన అంగరంగ వైభవంగా నిర్వహించబడి, భక్తులతో కిటకిటలాడింది. గురువారం వేకుజము నుండి కలకడ, గుర్రంకొండ, కె.వి పల్లి, రాయచోటి, మదనపల్లి, పీలేరు, కలికిరి మరియు వివిధ జిల్లాల నుండి భక్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి కృపకు పాత్రులు అయ్యారు. జరి మహోత్సవంలో భక్తులు నేల ఈనిందా అన్న రీతిలో రావడం అందరిని ఆశ్చర్యపరిచింది. జరి మహోత్సవంలో కోలాటాలు బళ్లారి డప్పుల మధ్య నాణెములు దేవరెద్దులు ఊరేగింపుగా వచ్చి జరిలో స్నానాలు ఆచరించి భక్తులు దర్శనమిచ్చి వెళ్లడం జరిగింది. ప్రయాణికుల సౌకర్యార్థం పీలేరు, మదనపల్లి టూ డిపో లకు చెందిన 28 బస్సులను కలకడ నుండి జరి మహోత్సవం వరకు నడపడం జరిగిందని పీలేరు, మదనపల్లి టు డిపో మేనేజర్లు నిర్మల, అమరనాథ లు తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐలు, ఎస్సైలు ఇద్దరు చొప్పున హెడ్ కానిస్టేబుళ్లు ఏడు మంది, పోలీసులు 38 మంది, హోం గార్డులు 12 మంది బందోబస్తు నిర్వహించి, ప్రయాణికులు సౌకర్యార్థం వారికి అన్ని విధాల సహకరించినట్లు కలకడ ,కలికిరి సీఐలు గురునాథ, రెడ్డి శేఖర్ రెడ్డి లు తెలిపారు. ఈ జర మహోత్సవ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది సుబ్బరామయ్య ,ఎమ్మెల్ శేఖర,విపి రెడ్డి, కలకడ, గుర్రంకొండ ఎస్సైలు రామాంజనేయులు, మధు రామచంద్రుడు, పోలీసు సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఎంఎల్‌ఏ అమర్ నాథ్ రెడ్డి డాక్యుమెట్ల రద్దుకు ఉత్తర్వులు

### అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలకు జాయింట్ కలెక్టర్ ఆదేశం

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జిల్లాలో సంచలనం సృష్టించిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ రిజిస్ట్రేషన్ లపై జిల్లా యంత్రాగం కఠిన చర్యలకు ఆదేశించింది. ఇప్పటికే రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచి అక్రమ భూములను తొలగించిన అధికారులు ,తాజాగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్ లు కూడా రద్దు చేయాలని గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశాలతో రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని సబ్ రిజిస్ట్రార్ తో మాట్లాడారు. డాక్యుమెట్ల రద్దుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత ఎడాది మే ఆరో తేదీన ఆకేపాటి అమర్నాథ్రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సుజన ,ల పేరుతో 1768, 1767, 1774, 1770 డాక్యుమెంట్లు రిజిస్టర్అయ్యాయి. ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్రెడ్డి పేరుతో మే 8న 1773 డాక్యుమెంట్, మే 10న 1769 డాక్యుమెంట్ నెంబర్తో ఆకేపాటి సుజన,1772 డాక్యుమెంట్ నెంబర్తో ఆకేపాటి జ్యోతి మ్మ పేర్లతోతో రిజిస్టర్ అయ్యాయి. ఈ డాక్యుమెంట్లు అన్నింటిని రద్దు చేసేందుకు ఉత్తర్వులుజారీ అయ్యాయి. శుక్రవారం పైన పేర్కొన్న ఏడు డాక్యుమెంటను రద్దు చేస్తారు.

### హైకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే సోదరుడు

తమ పేర్లతో ఉన్న భూములను రెవెన్యూ వెబ్ల్యాండ్ నుంచి తొలగించడంపై ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు హైకోర్టులో రిట్ పిటిషన్ (5038) దాఖలు చేశారు. జస్టిస్ గన్నమనేని రామ కృష్ణ ప్రసాద్ ఈ కేసును విచారిస్తున్నారు. ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జిల్లా కలెక్టర్ మరో ఐదు మందిని చేర్చారు.



ఆకేపాటి ఎస్టేట్ లో నిర్మించిన భారీ భవనం

# చింతల గంగమ్మ జాతరలో ఘోర విషాదం

సిరిబండి కింద పడి వ్యక్తి మృతి... మూడేళ్లలో రెండవసారి మృత్యువాత



పులివెందుల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

పులివెందుల మండల పరిధిలోని ఆర్. తుమ్మలపల్లె సమీపంలో గురువారం జరిగిన చింతల గంగమ్మ జాతర లో ఘోర విషాదం చోటు చేసుకుంది. సిరి బండి ఊరేగింపు మహోత్సవంలో సిరి బండి కింద పడి ఆర్. తుమ్మలపల్లి గ్రామంలోని హరిజన వాడకు చెందిన ఎమ్. సుదర్శన్ (62) అలియాస్ గుండు మృతి చెందాడు. చింతల గంగమ్మ జాతరలో ఈ మూడేళ్లలో సిరి బండి కింద పడి మృతి చెందడం రెండవ సారి .ప్రతి ఏడాది మహా శివరాత్రి పర్వదినం మరుసటి రోజు అంగ రంగ వైభవంగా చింతల గంగమ్మ జాతర జరుగుతుంది. రెండు సంవత్సరాల క్రితం జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి సిరి బండి కింద పడి మృతి చెందిన విషయం మరువక ముందే మళ్ళీ ఒక ఏడాది తరువాత మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఆర్. తుమ్మల పల్లె గ్రామంలో సిరి బండి ఊరేగింపు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదశాత్తూ బండి కింద పడటంతో బండి గాను సుదర్శన్ నడుముల మీద ఎక్కి పోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గమనించిన గ్రామస్తులు సుదర్శన్ ను హుటా హుటీనా చికిత్స కోసం పులివెందుల లోని వైఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఆసుపత్రికి తీసుకెళ్లగానే అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. దీనితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎమ్ సుదర్శన్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె గలరు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### వైభవంగా జరిగిన జాతర

సిరి బండి జాతరలో అపశృతి ఏర్పడినప్పటికీ జాతర వైభవంగా సాగింది. ఆర్ తుమ్మల పల్లె గ్రామం నుంచి చింతల గంగమ్మ దేవస్థానం వరకు ఊరేగింపు సాగింది. గంగమ్మ దేవస్థానం వద్ద జాతర సందర్భంగా అమ్మ వారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలకరించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. చింతల ప్రాంతం అంతా జన సందోహంతో నిండి పోయింది. అర్బన్ సిఐ నరసింహులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు

# గంజాయి స్వాధీనం, వ్యక్తులు అరెస్ట్

గోపవరం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గోపవరం మండలం పిపి. కుంట చెక్ పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలలో గంజాయిని స్వాధీనం చేసుకుని, ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ శాఖ వారు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు కడప ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ఆ శాఖ బద్వేల్ కు చెందిన ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సీతారామరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నీలకంఠేశ్వర్ రెడ్డిలు పి పి కుంట చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఒక ద్విచక్ర వాహనంలో ముగ్గురు వ్యక్తులు 850 గ్రాముల గంజాయిను తరలిస్తున్నట్లు తనిఖీలో తేలిందన్నారు. ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని వారు ఇచ్చిన సమాచారం మేరకు నాయుడుపేటకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 950 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో మరో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉన్నదని వారు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ హెడ్ కానిస్టేబుల్ ఏవి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కానిస్టేబుల్ స్టేషన్ సిబ్బంది రంగస్వామి, హెడ్ కానిస్టేబుల్ సి నారాయణ రెడ్డి, బాలయేసు, కానిస్టేబుల్లు కొండలరావు, పెద్ద హుస్సేన్, గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.






### అక్రమ నిర్మాణాలపై

# రెవెన్యూ అధికారులు కొరడా

రూ.2కోట్ల విలువ చేసే నిర్మాణాలు తొలగింపు

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు : తహశీల్దార్



సిటిఎంలో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

పట్టణ పరిసర ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడ జులిపించారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని జేసిబిలతో రెండు రోజులుగా రెవెన్యూ అధికారులు తొలగించారు. సుమారు రూ.2కోట్లు విలువ చేసే అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగింది. రెండురోజుల క్రితం కొండామర్రిపల్లె పంచాయితీ దేవతానగర్‌లోని రాజరాజేశ్వరి గుడి వద్ద సర్వేనెంబర్ 1029లోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన షెడ్‌ను తొలగించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆక్రమణ దారుడు చలపతి రెవెన్యూ అధికారులపై దాడులకు పాల్పడి అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న జేసిబికి నిప్పుపెట్టడం జరిగింది. ఈ ఘటనపై రెవెన్యూ అధికారులు తీవ్రంగా స్పందించి బాధితునిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆక్రమణదారులు రెవెన్యూ అధికారులపై దాడులకు పాల్పడిన ఘటనపై జిల్లాకలెక్టర్ చామకూరి శ్రీధర్, సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌లు స్పందించి చలపతి ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో భాగంగా సిటిఎం, అమ్మచెరువుమిట్ట, కోమిటివానిచెరువు, ఎస్‌బిఐ కాలనీ వద్ద ఉన్న అక్రమ స్థలాలను జేసిబిలతో తొలగించారు. కోట్లాది రుపాయలు వలువ చేసే ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ దనాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులపై ఎక్కడైనా దాడులు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎవరిపైన అయినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెండు రోజులుగా ప్రభుత్వ ఆక్రమణ స్థలాల్లో నిర్మాణాల తొలగింపుకు రెవెన్యూ అధికారులు చేపడుతున్న చర్యల పట్ల ఆక్రమణ దారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. మదనపల్లె పరిసర ప్రాంతాల్లో స్థలాలకు అధిక ధరలు రావడం పట్ల ఆక్రమణదారులు రోజు రోజుకు పెరుగుతున్నారు. రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సి ఉందని పలువురు కోరుతున్నారు.




## ప్రభుత్వ పురుషుల కళాశాలలో పోటీలు



కడప ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త): సమాజ అభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర అనే అంశం పైన వకృత్వపు పోటీలు మరియు జనరల్ సైన్స్ మరియు బయోటెక్నాలజీ పైన క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ సైన్సు దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులలో శాస్త్రీయతను పెంపొందించటంలో ఇటువంటి కార్యమాలు తొడ్పా డుతాయాని తెలియజేసారు. జంతు శాస్త్ర శాఖ వారి ఆధ్వర్యంలో వకృత్వపు పోటీలు నిర్వహించి మొదటి ద్వితీయ తృతీయ విద్యార్థులకు బహుమతులను సైన్స్ దినోత్సవం రోజు ప్రధానం చేస్తారని డాక్టర్ వై సావిత్రి తెలియజేశారు. అలాగే క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచినటువంటి రెండు టీంలను డాక్టర్ బి రాజేశ్వరి అభినందించారు. కార్యక్రమంలో కల్పన రామచంద్ర సురేష్ మహేష్ నాగేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు షాహిన్, మహేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తవళ శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

నిమ్మనపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



స్వయంభుడు యోగ నేల మల్లేశ్వరుడు, మహాశివరాత్రి సందర్భంగా నిమ్మనపల్లి మండలం తవలం పంచాయతీలో గల అటవీ ప్రాంతంలోని శివాలయంలో బుధు గురువారాలలో ఘనంగా కార్యక్రమాలు జరిగాయి బుధవారం పగలు దైవ దర్శనాలు అభిషేకాలు రాత్రి శివపార్వతుల కల్యాణోత్సవం వీధి నాటకాలు జరగా గురువారం అంగరంగ వైభవంగా జాతర జరిగింది మొక్కుబడులు తీర్చుకునేందుకు ఎద్దులబండ్లు,ట్రాక్టర్ల ద్వారా చాందిని బండ్లు నడిచాయి నిమ్మనపల్లి పోలీసులు ఎస్సై తిప్పేస్వామి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు మదనపల్లి టు డిపో వారు బస్సులు నడిపారు ఈ కార్యక్రమంలో దేవాలయం తాత్కాలిక చైర్మన్ మేషరామకృష్ణ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న సర్పంచ్ రెడ్డప్ప ఆహ్వానం మేరకు ఈ దేవాలయంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి టిడిపి సీనియర్ నాయకుడు నందకుమార్ మాజీ ఎంపీపీలు రెడ్డప్ప రెడ్డి రామకృష్ణ సర్పంచ్ రెడ్డప్పపార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాజన్న అన్నదాన ధర్మకర్తలు మేషరామకృష్ణ, సీఎం రెడ్డప్పరెడ్డి, సర్పంచ్ రెడ్డప్ప, కొందవంక చెరువు చైర్మన్ పుంగనూరు రెడ్డప్ప,గ్రామ కార్యదర్శి గౌతమి విఆర్వ శ్రీనివాసులు పాల్గొనగా యోగ పండితులు నరసింహస్వామి శంకరయ్య స్వామి రెడ్డప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తాదులు హాజరయ్యారు.

## మల్లయ్యకొండ కమిటీ సభ్యుల నిజాయితీ

తంబళ్లపల్లె ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ః



బ్యాగును అప్పజెప్తున్న కమిటీ సభ్యులు

తంబళ్లపల్లెకు మహాశివరాత్రి సందర్భంగా వేలాదిమంది తరలివచ్చిన భక్తులలో మదనపల్లెకు చెందిన సుహాసిని కొండ కింద ప్రయాణంలో తన విలువైన వస్తువుల బ్యాగు పోగొట్టుకుంది. అదే సమయంలో మల్లయ్య కొండ ఆలయ కార్య నిర్వహణ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు,రామలింగారెడ్డి, సామిరెడ్డి, ధన శేఖర్, శ్రీనివాసులుల బృందానికి ఆ బ్యాగ్ దొరికింది. గురువారం ఆలయం సమీపంలో అందులోని అడ్రస్ ఆధారంగా వారు ఆమెను పిలిపించి బ్యాగు ను భద్రంగా అప్ప చెప్పారు. దీంతో సుహాసిని ఆనందానికి అవధులు లేక వారికి కృతజ్ఞతలు చెబుతూ మల్లయ్య కొండ మహాశివుని మహత్యం అని కొనియాడారు.

## పరిశోధనలు ప్రత్యేకంగా కొనసాగించాలి


మైదుకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ విభాగంలో వ్యవసాయ, ఉద్యానవన రెండు విభాగాలుగా రైతులు సేవలు పొందుతున్నారు.విద్య పరంగా వ్యవసాయ విద్య ఆచార్య యన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చిరుధాన్యాలు, తృణధాన్యాలు, వరి లాంటి పైర్లు మృతిక శాస్త్రం మొదలగు విభాగాలు వ్యవసాయ విద్య బోధన జరుగుతున్నది.ఉద్యానవన పంటల పైన వెంకటరామన్న గూడెం వద్ద ఉద్యానవన విశ్వ విద్యాలయంలో పండ్లు తోటలు, పసుపు, ఉల్లి, విస్తారంగా పండిస్తున్నారు. ఇలాంటి పంటలకు ప్రత్యేకత ఉండాలంటే ఉద్యానవన పంటలకు ప్రత్యేకత ఉండవలెను.పరిశోధనలు, విద్యా బోధన తప్పక ఉండవలెను.రాయలసీమ పైన దయతో ఉద్యానవన విశ్వవిద్యాలయం మరియు ఉద్యానవన పరిశోధన కేంద్రాలను వ్యవసాయ విద్యలోకి అనుసంధానం చెయ్యకుండా ప్రత్యేకంగా ఉన్నప్పుడు మాత్రమే ఉద్యానవన రైతుల ప్రయోజనాలను కాపాడిన వారవుతారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దయవుంచి ఉద్యానవనం విశ్వ విద్యాలయం మరియు ఉద్యానవన పంటల పైన పరిశోధనలు ప్రత్యేకంగా కొనసాగించాలని కోరుతూ గుండం. రాజు సుబ్బయ్య, పసుపు రైతు సంఘం వైఎస్ఆర్ జిల్లా జి.రాజమోహన్ రెడ్డి,కేపీ ఉల్లి మరియు ఉద్యానవన సహకార సంఘం బిపి వెంకట ప్రతాప్ రెడ్డి, ఎస్ జీవ రత్నం, కోరారు.

## శివరాత్రి ఆదాయం రూ 5,08,918.

తంబళ్లపల్లె ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ః మహాశివరాత్రి సందర్భంగా మల్లయ్య కొండ ఆలయంలో వచ్చిన తాత్కాలిక లెక్కింపు ఆదాయం రూ 5,08,918 వచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజా తెలిపారు. గురువారం ఆలయంలోని టికెట్లతో రూ 3,44,820, కల్యాణోత్సవం చదివింపులతో రూ 30,000, చందాలతో రూ 44,129, ఆలయంలోని గుడ్డ హుండీతో రూ66,969 మొత్తం రూ 5,08,918 ఆదాయం లభించింది. సాయంత్రం వరకు భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయంలో ప్రధాన హుండీ, ఇతర ఆదాయ వనరుల లెక్కింపు మార్చి 15న నిర్వహించనున్నట్లు ఈవో తో పాటు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో ముని రాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట లు మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు, ఫారెస్ట్, ఆర్టీసీ, వైద్య సిబ్బంది తోపాటు అన్నదాన ట్రస్ట్ కమిటీ, శివ భక్తులు ఇచ్చిన సహకారంతో ఉత్సవాలు విజయవంతమైనట్లు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ లెక్కింపులో కమిటీ సభ్యులు ఉత్తమ్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సిద్ధమ్మ, తులసీదర్ నాయుడు, బేరి శ్రీనివాసులు, రామచంద్ర, సుధాకర్ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, రామలింగారెడ్డి, సామిరెడ్డి, జగదీష్, భాస్కర్, శ్రీనివాసులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం

పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



పీలేరు తలుపుల పంచాయతీ అడవిపల్లి సమీపంలో వెలసిన శ్రీ మద్గుండాల మల్లేశ్వరస్వామివారి సన్నిధిలో మహ శివరాత్రుల పర్వదిన సందర్భంగా ఉచిత వైద్యశిభిరము నిర్వహించారు. గురువారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపుల ప్రధాన వైద్యాధికారుల ఆదేశాల మేరకు విచ్చేయు భక్తులకు ఉచిత వైద్య శిబిరంలో భక్తులకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత,చేతులు శుభ్రత గూర్చి వాటి ఆవశ్యకతను గూర్చి వివరించి, వడదెబ్బకు లోనుకాకుండా నీడ పాటున వుంటూ అధిక నీరు తీసుకోవాలని వివరిస్తూ ఓ ఆర్ యస్.పాకెట్స్, పంపిణీ చేశారు. తేలికపాటి చిరువ్యాధులైన తల,వళ్ళు,జలుబుతో బాధపడ్తున్న 128 మందికి సూచన సలహాలతో పాటు మందులు పంపిణీ చేయడమైనది. కార్యక్రమంలో హెచ్ ఇ, కొండయ్య, శ్రీనివాసులు,ఏ యన్ యం ఫా మున్నిసా, నాగవేణి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవోదయం 2.0 పోస్టరును ఆవిష్కరించిన తహసీల్దార్

కలికిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



నాటు సారా రహిత సమాజం దిశగా ఏపీని తీర్చిదిద్దే ధ్యేయంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రలు ఆవిష్కరించిన పోస్టరును గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరీభాయ్, వాల్మీకిపురం ఎక్సైజ్ సీఐ లతలు ఆవిష్కరించారు. తహసీల్దార్ మహేశ్వరీభాయ్ మాట్లాడుతూ నాటు సారా రహిత ఏపీగా ప్రభుత్వం తీర్చిదిద్దేందుకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించి నవోదయం 2.0 కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ లత మాట్లాడుతూ నాటు సారా, డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యతన్నారు. నవోదయం 2.0 కార్యక్రమం పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు కృషి చేసే విధంగా ప్రజలను చైతన్యపరుస్తామని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ గిరి, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## బుడతడు.. బహుమతి సాధించాడు

కలికిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



చిరుప్రాయం.. తెలివితేటల్లో అపార అనుభవం. వెరసి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించాడు. చదివేది సర్కారు బడి అయినా తన పరిజ్ఞానానికి అడ్డం లేదని నిరూపించాడు అన్విత్ నందన్. కలికిరి మండలం చింతమాకులపల్లి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగిన విభ లీఫ్ ఆఫ్ 2024-25 సంవత్సరానికి నిర్వహించిన ది వర్డ్ పవర్ ఛాంపియన్షిప్ పోటీలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అన్విత్ నందన్ తాతయ్య కృష్ణప్ప, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్కుమార్రెడ్డి పర్సనల్ అసిస్టెంట్గా, తల్లి హేమలత వాల్మీకిపురం వ్యవసాయశాఖ అధికారిణిగా ఉన్నారు. తండ్రి వేణుగోపాల్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన అన్విత్ నందన్ను ఎంఈవో కరీముల్లా, హెచ్ఎం భారతి, ఉపాధ్యాయులు హసీనా అభినందించారు.

## రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యం నడుస్తోంది

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న నిస్సార్అహ్మద్

రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తోందని నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ నిస్సార్అహ్మద్ తెలిపారు. గురువారం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడమే పనిగా ప్రభుత్వ పెట్టుకొందన్నారు. పోసాని క్రిష్ణ మురళిని అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వైకాపా నాయకులపై కక్షసాధింపుతో కేసులు నమోదు చేయడం జరుగుతోందన్నారు. పండగ రోజు కూడా రెడ్బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన హితవు పలికారు. ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం పట్టించుకొన్న పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఈకార్యక్రమంలో వైపాకా నాయకులు ఎస్ఎ.కరీముల్లా, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి శివాలంయలో సర్పంచ్కు ఘన సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : పట్టణ సమీపంలోని రూరల్ మండలం వేంపల్లి మల్లయ్యకొండ శివాలయం వద్ద కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు. గురువారం ఆయన కుటుంబసభ్యులతో కలసి శివాలయ దర్శనానికి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ చలపతితో పాటు విజయభారతి విద్యాసంస్థల అధినేత సేతులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈకార్యక్రమంలో యువ నాయకులు శశికుమార్, బిఎస్పి అధ్యక్షులు పునిత్, ఆలయ ఛైర్మెన్ సుబ్రమణ్యం నాయుడు, కమిటీ సభ్యులు వెంకటరమణనాయుడు, ఉదయ్కుమార్నాయుడు, చంద్రశేఖర్, డైలాగుల మధు, కిషోర్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రెవెన్యూ అధికారులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో సబ్కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ కబ్జా అయిన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు వెళ్ళిన ఆర్ఐ శేషాద్రిరావు, విఆర్ఓ ప్రసాద్లపై చలపతి, ఆయన అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు నోటీస్బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, నరసింహా, రాజేష్ పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మండలం ముష్టూరు పంచాయితీ వలసపల్లె గురువారం సమీపంలో కానకచెట్టుకింద పేకాట ఆడుతున్న చిన్నరెడ్డప్పరెడ్డి,జివెంకటరమణ, పి.వెంకటరమణ, ఎం.క్రిష్ణప్పలను అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. అదే విధంగా వీరి వద్ద నుంచి రూ.4600లు స్వాధీనం చేసుకొన్నామన్నారు.

## విషపదార్థం తిని బాలిక మృతి

బద్వేలు, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త): పట్టణంలోని గుంతపల్లె వద్ద నివాసం ఉంటున్న వీరయ్య మనవరాలు మంజులాబి (6)పొలంలో చల్లే విషపదార్థం తిని మృతి చెందారు. ఆదివారం మంజులాబి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పొలాలకు చల్లేందుకు పెట్టిన విషపదార్థం సేవించింది. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో కడపకు తరలించారు. రెండు రోజులపాటు చికిత్స పొందిన అనంతరం గురువారం చిన్నారి మృతి చెందింది. విషయం తెలుసుకున్న బంధువులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇంట్లో ఆడుకుంటూ తిరుగుతున్న మంజులాబి లేదని తెలియడంతో ఇంట్లోవారు ఈ విషయం జీర్ణించుకోలేకపోతున్నారు.

## అమరవీరుల దినోత్సవం విజయవంతం చేయండి

కె.వి పల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న దుడ్డు రామకృష్ణ

ఎస్సీ వర్గీకరణ లక్ష్యయ సాధనలో ప్రాణాలర్పించిన అమరవీల దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన పీలేరులో పాత్రికేయులతో మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. మార్చి 01న షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్య సాధనకై ప్రాణాలర్పించిన అమరవీరులకు జిల్లా, నియోజకవర్గ, మండల, స్థాయిలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆరు మండలాల ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులందరూ మార్చి 1న పీలేరు కేంద్రానికి చేరుకొని అమరవీరుల దినోత్సవం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, పీలేరు మండల ఇంచార్జ్ చరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు దిగ్విజయంగా పూర్తి చేయాలి



కమలాపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండల పరిధిలోని పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య పెక్రము నందు పనిచేయుచున్న పి. జావలి ప్రసూన ఉన్నత చదువుల దిగ్విజయంగా పూర్తి చేయాలని డాక్టర్ మొహరం తెలిపారు పీహెచ్సీ డాక్టర్ జావలి ప్రసన్న ఉన్నత చదువులు చదివేందుకు వెళుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివే నిమిత్తము వెళుతున్న సందర్భంగా డాక్టర్ ప్రసన్న దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలన్నారు ఆమె వృత్తి పట్ల గౌరవము నిబద్ధతతో పని చేసి మంచి డాక్టర్ గా గుర్తింపు పొందారన్నారు. అనంతరం డాక్టర్ జావలి ప్రసన్న మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రతి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ఇక్కడ పనిచేసిన ప్రతి సిబ్బంది నాకు సహకారం అందించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయసంపల్లె పిహెచ్సి డాక్టర్ కాలహల్లేశ్వర రెడ్డి సిహెచ్ఓ విజయలక్ష్మి ఆరోగ్య విస్తరణ అధికారి నర్సింహారెడ్డి వెంకటరత్నం సూపర్వైజర్ విజయ కుమారి ఏఎన్ఎం ఆశా వర్కర్లు సిహెచ్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించండి

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27 ,ప్రభాత వార్త బకాయిదారులందరూ సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద పన్నులు వసూలు చేయు సిబ్బంది మరియు నీటి సరఫరా చేయు సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్రమ కుళాయిలు అన్నీ కూడా తక్షణమే రెగ్యులర్ చేయించాలని చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించాలని సిబ్బందికి తెలిపారు. కొంత మంది పురపాలక సంఘం ద్వారా అందించే త్రాగునీరు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ పనులకు, స్లాబ్, క్యూరింగ్ మరియు ఇతర నిర్మాణ పనులకు వాడుతున్నట్లు తెలిసిందని, బ్రహ్మ సాగర్ నుండి మునిసిపాలిటీ అందించే త్రాగునీటి లో తగు మోతాదులో క్లోరిన్ వుండడం వలన సదరు నీటిని స్లాబ్, క్యూరింగ్ ఇతర ఎలాంటి నిర్మాణ పనులకు వాడిన ఇనుము,సిమెంట్ తదితర వాటితో రియాక్షన్ జరిగి ఇంటి నిర్మాణాలు త్వరగా పాడవుతాయి ఈ విషయాలపై మీరు సరఫరా చేయు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చేది వేసవి కాలం కాబట్టి నీరు వృథా చేయకుండా అవసరం మేరకే వాడుకోవాలన్నారు. కావున పన్ను బకాయిదారులందరు కూడా అన్నీ రకాల సకాలంలో తప్పక చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ పాల్గొన్నారు

## సర్వే పింఛన్లపై సమీక్ష

దువ్వూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండలంలో జరుగుతున్న పీఫోర్ సర్వే అలాగే మార్చి 1వ తేదిన పంపిణీ చేసే పింఛన్లపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందిచే సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ పీఫోర్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి వారి వివరాలు సేకరించాలన్నారు. ప్రతి రోజు తమకు కేటాయించిన గృహాలలో సుమారు 20గృహాలను సర్వే చేస్తే పూర్తవుతుందని అన్నారు. అలాగే మార్చి 1వ తేదిన పింఛన్ల పంపిణీని పకడ్బందిగా పూర్తి చేయాలన్నారు. అలాగే పింఛన్ అందజేసే సమయంలో 300మీటర్ల లోపల అందజేయాలన్నారు. అలా దూరంగా అందజేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దఫా ఉదయం 6గంటల నుండి కాక 7గంటల నుండి పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిలో కూలీల సంఖ్యను పెంచాలి

దువ్వూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎంపీడీఓతో పాటు ఏపీఓ వసంతకుమార్ మాట్లాడుతూ వ్యవసా య పనులు పూర్తి అవుతున్నందున ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ సంఖ్యలో పనిచేసే విధంగా చూడాలన్నరు. ప్రస్తుతం 23గ్రామ పంచాయతీల్లో 800 మంది మాత్రమే పనిచేస్తున్నారని ప్రతి పంచాయతీలో కనీసం 200మంది పనిచేసే విధంగా చూడలన్నారు. అలాగే 100 రోజులకు దగ్గరలో ఉన్న కూలీలను గుర్తించి వారిని 100రోజులు పూర్తి అయ్యేవిధంగా చూడాలన్నారు. ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్షలో ఈసీ ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా అన్నప్రసాదం వితరణ

కడప: ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త): మహాశివరాత్రి సందర్భంగా తల్లిదండ్రులైన కీర్తిశేషులు కల్లూరు నాగసుబ్బమ్మ కల్లూరు చిన్న ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇంటాక్ ఆఫీసర్స్ పెన్షనర్స్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆత్మీయ సహకార కమిటీ డైరెక్టర్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు లయన్ కల్లూరు బాల ఎల్లారెడ్డి నూతన ఆర్టీసీ బస్టాండ్ నందు వేలాదిమందికి భక్తాదులకు అన్నవితరణ చేయడమైనది. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ఆర్టీసీ డిపో మేనేజర్ డి ఢిల్లీశ్వర రావు ప్రాంతీయ మేనేజర్ పి గోపాల్ రెడ్డి ఎంఈఓ జి.గంగిరెడ్డి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి కేంద్ర నియంత్రణ కమిటీ డైరెక్టర్ అవతాల రామానుజుల రెడ్డి ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం బివి సుబ్బరాయుడు వెంకటసుబ్బయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు నారాయణరెడ్డి వి.వెంకటేశ్వర ఆచారి నర్రెడ్డి రామలింగారెడ్డి సోమా మోహన రామారెడ్డి రమణారెడ్డి టి.బాలిరెడ్డి సొంటం ప్రసాద్ శ్రీధర్ రెడ్డి శేఖర్ తదితరులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శివభక్తులకు అన్నదానం



మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మై ఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో శివ భక్తులకు అన్నదానం చేశారు. గురువారం శాస్త్రి వీధి లోని బసవన్న కట్ట దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించటం అభినందనీయమన్నారు. మహాశివరాత్రి భారతదేశంలోనే ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ అన్నారు. శివరాత్రి పర్వ దినమును భక్తిశ్రద్ధలతో శివుడు ధ్యాసలో ఉంటూ అత్యంత నిష్టతో జరుపుకోవడం జరుగుతుందన్నారు. శివుడి భజనలు చేసుకుంటూ రాత్రంతా శివ నామస్మరణలో ఉదయం వరకు ఉపవాస దీక్షలో ఉంటూ ఉదయం పరమేశ్వరుడు దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతృప్తిని కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి వెండి జల్లెడ వితరణ



వెండి జల్లెడను అందజేస్తున్న దాతలు

రామాపురం ఫిబ్రవరి 27 ప్రభాత వార్త మండలంలోని హసనాపురం పంచాయతీ లో వెలసిన గంగాభవాని సమేత మూల స్థానములేశ్వర స్వామి ఆలయానికి అదే గ్రామంలోని గొల్లపల్లి కు చెందిన పప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి పప్పి రెడ్డి అమర్నాథ్ రెడ్డి కాంట్రాక్టర్లు కుటుంబ సమేతంగా వెళ్లి గురువారం స్థానిక మూలాస్థానేశ్వర్ ఆలయంలో లోని ప్రధాన అర్చకులు శేషు స్వామికి వెండి జల్లెడను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారికి ఒక లక్ష 13 వేలు విలువ చేసే కేజీ వెండితో చేసిన జల్లెడను వితరణ చేయడం సంతోషంగా ఉందన్నారు దేవుడు తమ వంతు సహాయ చేసిన ఆర్థిక స్తోమతలో కొంత దేవునికి పెట్టడం సంతోషంగా ఉందన్నారు.

## వాసవి వనితా క్లబ్ సేవలు అభినందనీయం



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త): మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని రూపరాంపేట శివాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులను దృష్టిలో ఉంచుకుని వేసవి తాపం తీర్చేందుకు వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, సెక్రటరీ బచ్చు సందీప్కుమార్, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, కోశాధికారి ఉరిమి పద్మావతిల ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో భక్తులకు వాటర్బాటిళ్లు, మజ్జిగ వితరణ చేపట్టడం సంతోషకరమని సీనియర్ న్యాయవాది పీవీఎన్.ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావులు అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అనేక రకాల సేవలందించడమే కాకుండా మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజల దాహార్తి తీర్చేలా మజ్జిగ, వాటర్ బాటిళ్లు వితరణ చేపట్టడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి సేవలు సంతోషకరమన్నారు. ప్రతి విషయంలో సహకరిస్తున్న దాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాటకొండు వెంకటసుబ్బయ్య, పెసల సుధాకర్, ముచ్చర్ల సుజాత, సుభాషిణి, భార్గవ్, రవి, కృష్ణమూర్తితో పాటు పలువురు వాసవి, వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


## అతివేగం అనర్థదాయకం



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త): వాహనదారులు అతివేగాన్ని తగ్గించి నిదానంగా వాహనాలు నడిపినపుడే సురక్షితంగా గమ్యాన్ని చేరుకుంటారని అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణలు అన్నారు. గురువారం బద్వేలు టౌన్ పరిధిలోని పలు రహదారులలో తమ పోలీసు సిబ్బందితో కలిసి కలయతిరుగుతూ వాహనాల తనిఖీ చేపట్టారు. రోడ్డుపై అడ్డంగా నిలిపిన వాహనదారులకు వాహనాలకు సంబంధించిన రికార్డులు సరిగా లేనివారికి జరిమానా విధించారు. అనంతరం సీఐ రాజగోపాల్, ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణలు మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ట్రాఫిక్ రద్దీ అధికమైందని వాహనదారులు రోడ్లపైన ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి గురైతే అలాంటి వారిపై చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, పొల్యూషన్ మరియు రికార్డులను ఖచ్చితంగా కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. కావున వాహనదారులు పోలీసు నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. వాహనదారులకు గతంలో పోలీసులు వేసిన ఛలానాలను పెండింగ్ లేకుండా ఛలానాలు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వీరమోహన్, వెంకటేష్, రాజమోహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. హెడ్కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య, హోంగార్డు ప్రకాష్, సుధాకర్, గురవయ్యతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ.10,26,926

సిద్దవటం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండలం వంతాటిపల్లె గ్రామం శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానానికి సంబంధించి హుండీలను గురువారం లెక్కించగా రూ.10,26,926 ఆదాయం వచ్చిందని చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ సురేష్కుమార్రెడ్డి, కార్యనిర్వహణాధికారి మోహన్రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ జ్యోతి వెంకట సుబ్బారెడ్డిలు తెలిపారు. అలాగే వెండి ఒక కేజీ 324 గ్రాములు, బంగారం 2 గ్రాముల 650 మి.గ్రాములు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చంద్ర, అర్చకులు, పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇన్స్పైరింగ్ మైండ్స్ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై అవగాహన కార్యక్రమం

రాయచోటి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఇన్స్పైరింగ్ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెవివి ఫౌండర్ డాక్టర్ బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అర్థము లేని చిక్కు ముడులు విప్పి ప్రజలకు సుఖమైన జీవితాన్ని అందించేదే సైన్స్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. దేశాన్ని మూఢనమ్మకాలు పట్టిపీడిస్తున్నాయని బలులు చేతబడులు వంటి వ్యవహారాలు సమాజానికి మంచిది కాదన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించే వారికి ప్రజలు దూరంగా ఉండాలని వీటి వల్ల సమాజ పురోగతి ఆగిపోతుందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీని వినాశానికి కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానమే దేశ ప్రగతికి సోపానం అని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో మేధోసంపత్తికి కొదవలేదని శాస్త్రీయ దృక్పథం పరిశోధనాసక్తి వల్లనే నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉందని వివరించారు. విద్యార్థి దశ నుండి వీటిని అలవర్చుకుని సమాజంలో మూఢనమ్మకాలకు శాస్త్రీయ కార్యక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కల్పించి వారి జీవన విధానంలో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు మానవాళి అభివృద్ధికి విజ్ఞాన వికాసం ఏ విధంగా దోహదపడుతుందో గేయ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం డాక్టర్ బ్రహ్మారెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దర్శనం కోసం కొండెక్కుతూ వృద్ధురాలు మృతి

రామసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం గ్రామ సమీపంలో కొండపై వెలిసిన శ్రీ వాళీశ్వర స్వామి వారి దర్శనం కోసం గురువారం కొండపైకి వెళుతూ మార్గమధ్యలో వృద్ధురాలు మృతి చెందింది. స్థానికుల వివరాలు మేరకు కర్ణాటక రాష్ట్రం కోలారు జిల్లా గుండ్లపల్లం గ్రామానికి చెందిన జి. వెంకటమ్మ వయస్సు (75)వాళీశ్వర స్వామి దర్శనం కోసం ఉదయం కొండ ఎక్కుతూ మార్గమధ్యలో మృతి చెందింది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రత్యేక హోదా గురించి మాట్లాడకపోవడం దారుణం

వేంపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :



రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి ఆటు సీఎం చంద్రబాబు నాయుడు, ఇటు వైకాపా అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడకపోవడం దారుణం అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. చంద్రబాబుకు స్వర్ణాంధ్ర 2047 పిచ్చి, జగన్‌కు ప్రతిపక్ష నాయకుని హోదా పిచ్చి పట్టుకుంది తప్ప రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా గురించి ఇద్దరూ పట్టించు కోవడం లేదని ఆయన విరుచుకు పడ్డారు. గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్ర బాబు స్వర్ణాంధ్ర 2047 గురించి పదే పదే ప్రస్తావించడం హాస్యాస్పదం అన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలి ప్రతి పక్ష నాయకుని హోదా ఇవ్వాలని జగన్ పదేపదే అడగడం మూర్ఖత్వం అన్నారు. అసెంబ్లీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం ప్రతి పక్ష నాయకుని హోదా రావాలంటే మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 10 శాతం సభ్యులు వైకాపా పార్టీకి వుండాలి.అంటే 18 మంది వుండాలి. కానీ 11 మంది మాత్రమే వున్నారు. ఈ విషయం తెలిసి కూడా ప్రతి పక్ష నాయకుని హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా,లేకుంటే రాను అని జగన్ చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా స్వర్ణాంధ్ర 2047 నినాదాన్ని చంద్ర బాబు, ప్రతి పక్ష హోదా నినాదాన్ని జగన్ పక్కన పెట్టి ప్రత్యేక హోదా కోసం పోరాడాలని తులసి రెడ్డి సూచించారు.

## సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్రపై సమావేశం

వేంపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :



జాతీయ సైన్స్ దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేంపల్లి లోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జె వి వి జిల్లా ప్రధాన కార్యదర్శి వి. బాలబయన్న మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో శాస్త్రవేత్తల పాత్ర చాలా గొప్పది అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని అవలంభిచడం ద్వారానే సమాజం అభివృద్ధి వేగవంతం అవుతుంది అన్నారు. కొంతమంది మోసగాళ్లు సైన్స్ మ్యాజిక్ ప్రయోగాలు చేస్తూ మాయలు మహత్యాల పేరుతో ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో అవే మ్యాజిక్ ప్రక్రియలను విద్యార్థుల చేత చేయించి అందులోని మర్మాన్ని బట్టబయలు చేస్తూ అనేక మ్యాజిక్ ప్రక్రియలు చేశారు. అందులో భాగంగా ఐస్ గడ్డమీద పాలకుండ పెట్టి పాలను పొంగించారు. సలసలాకాగే నూనెలో నుంచి కాలే బజ్జీలను ఖాళీ చేత్తోనే బయటికి తీశారు. ఈ ప్రక్రియలలో వాటి వెనకఉన్నదంతా సైన్స్ అని దాని వెనుక ఉన్న మర్మాన్ని విప్పి చెప్పారు. సీనియర్ నాయకులు వై. అరుణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలు ప్రశ్నించే గుణాన్ని ఎలా అలవర్చుకోవాలి శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ విధానాల్లో అనుభవించుకోవాలని మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పిల్లలు ఆలోచనా సరళిని పెంపొందించుకోవాలని అనేక ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ పి. కేశవులు మాట్లాడుతూ అసత్యాన్ని సత్యంగా నిరూపించేదే సైన్స్ అన్నారు. నేటి విద్యార్థులు లోకానికి ప్రయోగాత్మకంగా ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు డి. శ్రీకాంత్ అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభియంత్ టెక్ ఎక్స్ పో ప్రారంభం



వేంపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

అభియంత్ టెక్నికల్ ఎక్స్ పో2025 ను ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ ప్రారంభించారు. గురువారం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు పలు రకాల టెక్నికల్ ఎగ్జిబిట్లు సాక్ భవనంలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను వైస్ ఛాన్సలర్ తో పాటు ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ లు సందర్శించారు. అనంతరం వీటి ఉపయోగాలపై అధ్యాయనం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకత బయట పడుతుందని, భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందని వైస్ ఛాన్సలర్ అన్నారు.

## క్షయ వ్యాధిని తరిమి వేయడమే లక్ష్యం

వేంపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :



తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను టి.బి ముక్తి పంచాయాత్ టీం ఆకస్మిక చేసారు, టీం సభ్యులైన డాక్టర్ మహమ్మద్ తహ, మరియు డాక్టర్ శ్రావణ్ కుమార్ ఇప్పటి వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదయిన క్షయ వ్యాధి కేసుల సంఖ్య, చికిత్స పొందుచున్న వారి సంఖ్య, చికిత్స మధ్యలో ఆపివేసిన వారు, మరణించిన వారి వివరాలు, రోగులకు మందులు బందుతున్నాయా లేదా అని ఆరాతీశారు. 2030 వాటికి భారత దేశం నుండి క్షయ వ్యాదిని తరిమి వేయాలని భారత దేశాన్ని టి.బి ముక్త భారత్ గా తీర్చి దిద్దలని క్షయ వ్యాధి లేకుండా చేయాలని,కావున గుర్తించిన ప్రతి రోగికి మందులు ఆశా కార్యకర్త ద్వారా వంద శాతం డాట్స్‌గా నియమించి అందరికీ చికిత్స మరియు రోగులకు పోషాకాహారము తీసుకొనేలా అవగాహన స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా పోషకాహార లబించు లాగ చూడాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరిపుల్లా, డాక్టర్ రేష్మా, ఫార్మసిస్ట్ ఓబులేసు, సి. హెచ్. ఓ లుసోమేశ్వరి, ప్రసన్న, సాయి దివ్య పాల్గొన్నారు.


## ముస్లిం సోదరుల ప్రార్ధనలకు వసతులు కల్పించండి



ప్రొద్దుటూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మార్చి 2 వ తేదీ నుండి ముస్లింల కు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ముస్లిం ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో మరియు మసీదులు ఉన్న ప్రాంతాల్లో పర్యటించి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచాలని స్థానిక మున్సిపల్ మైనారిటీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం కార్యాలయంలో నేరుగా మున్సిపల్ కమిషనర్ను కలిసి వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంచి నీరు ఉదయం 3 నుండి 6 వరకు ఇవ్వాలని, వీధిలైట్లు పరిశీలించి లేని, వెలగని చోట్ల కొత్త లైట్లు ఏర్పాట్లు చేయాలని వైసిపి మైనారిటీ నాయకులు నూరి, వి ఎస్ చాంద్ బాష ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్, మహాబూబ్ బాషా, జిలాన్, ఇమ్రాన్, గఫార్, జాఫర్, చౌహుశేన్, షకీల్, హరీష్, రఫీక్, నాయబ్ రసూల్, అల్తాఫ్, రామారావు, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యులు గురువారం విద్యుత్ శాఖ అధికారులను కలిసి రంజాన్ మాసంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి కి వినతి పత్రం అందించారు. మార్చి రెండవ తేదీ నుండి రంజాన్ మాసం ప్రారంభం కాబోతున్న సందర్భంగా మార్చి 31 వరకు ప్రొద్దుటూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కూడా కరెంటు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం ఇస్తూ రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ రాత్రిపూట మసీదులలో తరావి నమాజులు ఆచరిస్తూ ఎక్కువగా ఆరాధనలు చేస్తూ ఉంటారని సెహరి,ఇఫ్తార్ సమయాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిరంతరం కరెంటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పై అవగాహన అవసరం



వాల్మీకిపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరం అని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మరియు క్షయ వ్యాధి చికిత్స పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రం లోని తోట వీధి లో నిర్వహిస్తున్న 104సేవలలో భాగంగా ప్రజలకు క్షయ వ్యాధి యొక్క లక్షణాలు, దేని ద్వారా వస్తుంది, ఎలా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంది, వ్యాధి నిర్ధారణ చేసుకోవాలంటే ఎక్కడకు వెళ్ళాలి, ఎవరిని సంప్రదించాలి, మందులు ఎంతకాలం తినాలి, రోగికి ప్రభుత్వం తరపున ఉన్న ప్రోత్సాహకం ఏమిటి వంటి అంశాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది మరియు వారి అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి., ఏఎన్.ఎమ్, ఆశాకార్యకర్త, లింక్ వర్కర్ రమణ, 104 సిబ్బంది కేశవ, ఆయిసా పాల్గొన్నారు.

## పెన్నానదిలో గల్లంతైన విద్యార్థి మృతి

సిద్దవటం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



సిద్దవటం మండలం జ్యోతి గ్రామం పెన్నానదిలో బుధవారం సాయంత్రం పెన్నానదిలో గల్లంతైన వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే శివరాత్రి పండగ సందర్భంగా కడప రవీంద్రనగర్‌లో నివాసముంటున్న ఎస్.షరీఫ్(17) మరో ఇద్దరు షేక్ సమీర్, షేక్ అహ్మద్‌లు బుధవారం నిత్యపూజ కోనకు వెళ్లారు. అనంతరం జ్యోతి సిద్దేశ్వర శివాలయాన్ని దర్శించుకొని సిద్దవటం మీదుగా కడపకు వెళ్లకుండా కడపకు జ్యోతి పెన్నానదిలో నుంచి మాచుపల్లి మీదుగా కడపకు వెళ్లడానికి వెళ్తుండగా పెన్నానదిలో ప్రమాదవశాత్తు బుధవారం మధ్యాహ్నం షరీఫ్ అనే విద్యార్థి గల్లంతయ్యాడు. స్థానికులు కొంత మంది సిద్దవటం మండల తహసీల్దార్ మాధవీలత దృష్టికి తీసుకెళ్లారు. పెన్నానదిలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం అగ్నిమాపక సిబ్బంది బుధవారం సాయంత్రం వరకు పెన్నా పరివాహక ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదు. గురువారం ఉదయం జ్యోతి సమీపాన పెన్నానదిలో ఆచూకీ లభ్యం కావడంతో శవ పంచనామా నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఈ విషయమై స్థానిక పోలీసులను వివరణ కోరగా జరిగిన ఘటనపై విచారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది అన్వర్ బాషా, పి.రాజా నాయక్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి అంకాలమ్మ ఆలయం వద్ద గురువారం టీ షాపు లక్ష్మిరెడ్డి పొలతల నుంచి వచ్చే భక్తులకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. భక్తులందరూ చల్ల చేసుకొని ఆయనను ప్రతి ఒక్కరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మార్చి 1, 2 న జరగబోవు గంగమ్మ జాతర సందర్భంగా జాతరలో బెల్టు షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీఐ వెంకటకొండారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం లక్కిరెడ్డిపల్లె ఎస్.ఐ రవీంద్రబాబుతో కలిసి గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సి. ఐ వెంకట కొండారెడ్డి మాట్లాడుతూ అమ్మవారికి చాందిని బండ్లు మొక్కుబడి ఉన్నవారు నిబంధనల మేరకు ఎత్తు తగ్గించి కట్టుకోవాలన్నారు. పోలీసుల అనుమతులు తప్పక తీసుకోవాలన్నారు. గంగమ్మ జాతరలో అశ్లీల నృత్య ప్రదర్శనలు, రికార్డ్ డాన్సులు, మైకులు,సౌండ్ బాక్సు వంటివి ఏర్పాటు చేసి భక్తులను ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతరలో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, దొంగతనాలు, మద్యం విక్రయాలు, పేకాట వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, వాహన దారులు పోలీసులకు సహకరించాలని అన్నారు. జాయింట్ వీల్ యాజమాన్యం ఫిట్ నెస్ అనుమతులు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఆలయం ముందు భాగం నుంచి భారీకేడ్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పూర్తిగా పోసానిపై కక్ష సాధింపు పనే



రైల్వేకోడూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వం కక్ష సాధింపు దిశగా ప్రయాణిస్తుందోందని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సినీ రచయిత, నిర్మాత, డైరెక్టర్ పోసాని కృష్ణ మురళిని కేవలం కక్ష సాధింపు తోనే డమ్మీ కేసులు పెట్టి వేధిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రభుత్వం అధినాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలో వైసీపీ నాయకులను టార్గెట్‌గా పెట్టుకొని పూర్తిస్థాయిలో హింస వాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్నారు. ప్రజా సమయములో ఇటువంటి తప్పుడు కేసులు ఎక్కువ కాలం ఉండవని ఈ విషయాన్ని ఉమ్మడి నాయకులు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటినుండి వైసీపీ నాయకుల మీద అరెస్టులు దౌర్జన్యాలు దాడులు పెరుగుతున్నాయని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. అనంతరం ఓబులవారిపల్లె పోలీస్స్టేషన్లో పోసాని కృష్ణమురళిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముద్దా బాబుల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, తోట శివ సాయి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, నాయిని హరి కృష్ణారెడ్డి, గౌతంరెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, రామకృష్ణ సిద్దయ్య, తిప్పన దుర్గయ్య, యూత్ లీడర్ శివారెడ్డి, కృష్ణారెడ్డి, రమణ, వినోద్ కన్నా, భరత్, కరిముల్లా, అన్వర్ భాష, కోడూరు మస్తాన్, ముజీబ్ తో పాటు వైసిపి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీమల్లేశ్వర స్వామిని దర్శించుకున్న పి.సురేంద్ర యాదవ్

కురబలకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కురబలకోట మండలం, కంటేవారిపల్లి నందు వెలసిన శ్రీమల్లేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం టిడిపి బీసీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ సందర్శించారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ హిందువులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాలలో మహాశివరాత్రి ఒకటని, ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని శైవక్షేత్రాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆయా ఆలయ కమిటీలు మెరుగైన సౌకర్యాలు కల్పించాయన్నారు.ఆలయాల అభివృద్ధి,పునర్నిర్మాణాల కొరకు తనవంతు సహాయ, సహకారాలు అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఆ పరమశివుడు ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## గ్రామస్థాయిలోనే వ్యాధులు గుర్తించడమే లక్ష్యం



మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త.

గ్రామస్థాయిలోనే వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, స్టేట్ ట్రైనర్ డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. బుధవారం త్యాగరాజు వీధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 3 రోజులు పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న ట్రైనర్ డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలు వ్యాధులను సకాలంలో గుర్తించలేక అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యాధులను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. వ్యాధులను గుర్తించడంతోపాటు చిన్న వ్యాధులకు ఇంటి వద్దనే మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో ట్రైనర్ చెప్పే విషయాలను జాగ్రత్తగా గుర్తించుకొని పేదలకు మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడులు

### భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ వస్తువులు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని కోనేటికాల్వ వీధిలో గురువారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ వి మల్లికార్జున ఆధ్వర్యంలో ప్లాస్టిక్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ ఎత్తున ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని వ్యాపారస్తులు ప్రభుత్వము గౌరవ సుప్రీంకోర్టు మరియు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు 120 మైగ్రమ్ కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు మరియు ప్లాస్టిక్ గ్లాసులు వాడకూడదని అమ్మకూడదని తెలియజేశారు. పై అంశంను ఉల్లంఘించిన యెడల వారిపై శాఖా పరమైన చర్యలను తీసుకొని మరియు భారీ జరిమానాలు విధించబడునని కమిషనర్ హెచ్చరించారు. ప్లాస్టిక్ దుకాణాలపై దాడుల్లో పబ్లిక్ హెల్త్ శానిటరీ ఇన్స్పెక్టర్ నూర్ భాషా సుబ్బరాయుడు సచివాలయ కార్యదర్శులు కరుణ శ్రీ, మాధవిరెడ్డి, రాజాశేఖర్ మరియు పాపారాయుడులు పాల్గొన్నారు.



## 10 చెత్త కుండీలు వితరణ



చెత్త కుండీలను వితరణ చేస్తున్న మనవతా కుటుంబ సభ్యులు

లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని అనంతపురం గ్రామం పంచాయతీ ఈడీగపల్లిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయానికి 10 చెత్త కుండీలను మనవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు చేతికి అందచేశారు. ఈ సందర్భంగా మనవతా సభ్యులు మాట్లాడుతూ మనవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతీ సంవత్సరం జాతర సందర్భంలో దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆలయ ఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ జాతరకు దాతల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మనవతా చేర్మెన్ బాల సుబ్రహ్మణ్యం, కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్, అధ్యక్షులు డాక్టర్ షఫీ నాయక్, కన్వీనర్ శివయ్య, జిల్లా డైరెక్టర్ చైతన్యారెడ్డి, రక్తదాత పక్కీరయ్య, కోశాధికారి రవి శంకర్, సభ్యులు వేల్పుల రవి, సిబ్బంది మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## బోదేషావలి దర్గాకు
# రూ.20లక్షలతో అభివద్ది పనులు



బోదేషావలి దర్గాలో ప్రార్ధనలు చేస్తున్న ముస్లీం మతసోదరులు

పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

పీలేరు పట్టణం మదనపల్లె మార్గంలోని బోదేషావలి దర్గాలో రూ.20లక్షల నిధులతో అభివద్ది పనులు చేపట్టారు. ఈపనులను పీలేరుకు చెందిన మైనారిటీ నాయకులు మహబూబ్‌బాషా, రియాజ్, రెడ్డిబాషా, బోదేషావలి, జాఫర్, తదితర ముస్లీం సోదరులు ప్రారంభించారు. ఇక్కడ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొంతమేరకు ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఇదే ఆవరణంలోని ప్రభుత్వ షాదీమహల్‌ను కూల్చివేసి చేతులు దులుపుకున్నారు. అప్పటి నుంచి ముస్లీం సోదరులు రంజాన్, బక్రీద్ ఇతర పర్వదినాల్లో నేలపైనే దుమ్ములోనే కూర్చొని ప్రార్ధనలు చేసుకునేవారు. ఈ సమస్యకు పరిష్కారమార్గం పీలేరు ముస్లీం మైనారిటీ నాయకులు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మైనారిటీల సంక్షేమం, అభివద్దికి పెద్దపీఠ వేస్తూ మదనపల్లె మార్గంలోని బోదేషావలి దర్గా అభివద్ది నిమిత్తం రూ.20లక్షలు మంజూరు చేశారు. ఈనిధులతో ముస్లీం మైనారిటీలు ప్రార్ధన సమయంలో నేలపై కూర్చోకుండా ఉండేందుకు సిమెంటు కాంక్రీట్‌తో ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. దీంతో పట్టణంలోని ముస్లీం మతపెద్దలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొవరతో ఈద్గా మైదానం అభివద్ది పరిచి ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ముస్లీంలు ఎమ్మెల్యేను కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు లారీ డ్రైవర్లు గాయపడిన సంఘటన గురువారం మదనపల్లిలో చోటుచేసుకుంది. ఆదిత్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఏర్పేడు మండలంకు చెందిన గంగా ప్రసాద్ యాదవ్ (35), చిన్నమండెం మండలం తుమ్మలగుంది చెందిన శంకర్ రెడ్డి(35) లు లారీ డ్రైవర్లగా పనిచేస్తున్నారు. వీరిద్దరూ బుధవారం రాత్రి ఏర్పేడు లోని సివిల్ సప్లై గౌడన్ నుంచి మదనపల్లి కు రెండు లారీలలో బియ్యం లోడ్ తీసుకొచ్చారు. లారీలను నేరుగట్టువారిపల్లి టమాటో మార్కెట్ యార్డులోని సివిల్ సప్లై గౌడన్ వద్ద పార్క్ చేసి, గురువారం ఉదయం టిఫిన్ తినడం కోసం ద్విచక్ర వాహనంలో ఇద్దరు మదనపల్లె పట్టణంలోకి వచ్చారు. టిఫిన్ తిని తిరిగి లారీల వద్దకు వెళుతుండగా కదిరి రోడ్లో ఎదురుగా వస్తున్న ఈచర్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్లు ఇద్దరు గాయపడటంతో వారిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



రామసముద్రం పిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని చెంబకూరు గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఓ భానుప్రసాద్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, సంక్షేమ పథకాల లబ్దిదారుల రికార్డ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ సచివాలయంకు వచ్చిన అర్జీలు తీసుకొని వాటిని పరిశీలించాలాన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులు కోసం ప్రత్యేక వైద్యశిబిరం



రామసముద్రం పిబ్రవరి27 ప్రభాతవార్త

మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించే వాళీశ్వర ఆలయం దగ్గర భక్తులు కోసం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లీలా, డాక్టర్ సునీత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్‌లు పరిశీలించారు. ఈవో ఆర్ డి సుధాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్, ఆశాకార్యకర్తలు సచివాలయం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## శివభక్తులకు అన్నదానం

రామసముద్రం పిబ్రవరి27 ప్రభాతవార్త



మండలంలోని ప్రసిద్ధి చెందిన బల్లసముద్రం కొండపై వెలిసిన వాళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మహా శివరాత్రి పర్వదిన మరుసటి రోజు గురువారం స్వామి దర్శనం కోసం వెళ్లే భక్తులు కోసం ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ ఆర్ కమతం పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పాలకోట తిమ్మప్ప భక్తులకు అన్నదానం చేశారు. టిడిపి నాయకులు తిమ్మప్ప మాట్లాడుతూ గత 20ఏళ్ళుగా వాళీశ్వర స్వామి భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.భక్తులకు వాళీశ్వర స్వామి సన్నిధిలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ప్రజలు పై స్వామి ఆశీస్సులు ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తానని పాలకోట తిమ్మప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలకోట తిమ్మప్ప వారి కుటంబసభ్యులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం

గోపూజ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి... అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు







**చిన్నమండెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా పుణ్యకార్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్య స్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సాంప్రదాయబద్ధంగా గోపూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు సహకారంతో అత్యంత ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ..అన్నదాన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు

# వైభవంగా అడవిపల్లె తిరుణాల



గుండాల మల్లేశ్వరస్వామి



మానేలతో ఊరేగింపుగా వస్తున్న నిర్వాహకులు



దైవ దర్శనానికి క్యూ లైనులో వేచి ఉన్న భక్తులు

**పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పీలేరు మండలం తలపుల పంచాయతీ అడవిపల్లె గుండాల మల్లేశ్వరస్వామి ఆలయంలో ఝరి, తిరుణాల అత్యంత వైభవంగా జరిగింది. గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామి వారి దర్శనం నిమిత్తం భక్తులు పోటెత్తారు. పెద్ద ఎత్తున భక్తులు ఝరిలో స్నానాలు ఆచరించి అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తలపుల, కేవీ.పల్లె, మండలాల నుంచి పెద్ద ఎత్తున మానేలతో ఊరేగింపుగా ఝరి తిరుణాలకు చేరుకున్నారు అక్కడ చేరుకున్నవారందరు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

**- హోరెత్తిన అన్నదాన కార్యక్రమాలు:**

తిరునాల సందర్భంగా పెద్ద ఎత్తున దాతలు పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు అన్నదాన కార్యక్రమానికి పోటీ పడ్డారు. మజ్జిగ, మంచినీరు, అందజేసి భక్తుల దాహార్తిని తీర్చారు. ఈసందర్భంగా పీలేరు నుంచి కార్లు, ఆటోలలో భక్తులు పోటెత్తడంతో తీవ్రమైన ట్రాఫిక్‌సమస్య తలెత్తింది. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి పోలీసులు తంటాలు పడాల్సి వచ్చింది. ఈరద్దీ సాయంత్రం వరకు కొనసాగింది.

# భరతమాత ముద్దు బిడ్డ చంద్రశేఖర్ ఆజాద్

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

భరతమాత ముద్దు బిడ్డ, సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి కార్యాలయం నందు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 94 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ జులై 23,1906 లో ఉత్తరప్రదేశ్ లోని ఒనావో జిల్లా, బాదర్గా గ్రామంలో ఒక పేద బ్రాహ్మణ పండిట్ సీతారాం తివాడి, జాగా రాణి దేవి దంపతులకు జన్మించిన గొప్ప దేశ భక్తుడు,బ్రిటీషు వారి నిరంకుశ పాలననుండి భారతమాత దాస్యసుంఖలాల నుండి విముక్తి కలిగించడానికి బ్రిటీష్ వారికి సవాల్ విసిరి వారిని గడగడలాడించిన బాహుబలి అని ఆయన సేవలను కొనియాడారు. మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం, పరిపూర్ణవంతమైన వ్యక్తి,ఆదర్శవంతమైన నాయకత్వానికి మారుపేరు.తన 15 సంవత్సరాల వయస్సులోనే గాంధీ గారి సహాయ నిరాకరణోద్యమం లో పాల్గొని 1921లో అరెస్టయి జైలు జీవితం గడిపి బయటికి వచ్చి పోలీసులకు ఏ పరిస్థితుల్లోనూ పట్టుబడను అని సవాల్ విసిరి,బ్రిటీష్ వారిని దేశం నుండి పారద్రోలడానికి విప్లవ పంథానే సరియైన మార్గమని తన సహచరులకు, గ్రామీణ యువకులకు తుపాకీ శిక్షణ యిచ్చి పోలీసులపై కాల్పులు జరిపించారన్నారు.




1931,ఫిబ్రవరి 27 వ తేదీన ఆల్ఫ్రెడ్ పార్కులో పోలీసులతో జరిగిన కాల్పుల్లో చివరి తూటావరకూ పోరాడి ఒక్క తూటా మిగిలివుండగా పోలీసులకు చిక్కకూడదనే తన ప్రతిజ్ఞను నెరవేర్చుకొనుటకు ఆ ఒక్క తూటాతో కాల్చుకొని తనకు తాను ప్రాణ త్యాగం చేసుకున్న విప్లవవీరుడు భరతమాత ముద్దు బిడ్డ చంద్రశేఖర్ ఆజాద్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు,కోశాధికారి పి.శ్రీనివాసుల్ రెడ్డి,కార్యదర్శి సత్తార్,నాగార్జున, బాలగురన్న, ఆవాజ్ కమిటి కార్యదర్శి అన్వర్ బాష, రసూల్, సీనియర్ దళిత నాయకులు మునెయ్య,బాలయ్య, మునెయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి





**బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మహాశివరాత్రి మహోత్సవాలో భాగంగా మూడవరోజు మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం సుప్రభాత సేవ నామ సంకీర్తనలు పూజా కార్యక్రమాలలో పూర్వమఠాధిపతి కుమారులు వెంకటాద్రిస్వామి, వీరభద్రయ్యస్వామి, వారి దంపతులు చేత పూజలు నిర్వహించామని పిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. శివక్షేత్రాలకు వెళ్ళివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో స్వామివారినిదర్శించుకున్నారు.


**అభివృద్ధి పనులు పరిశీలించిన విశ్వబ్రాహ్మణుల రాష్ట్ర అధ్యక్షుడు**

బ్రహ్మంగారిమఠంలో దేవదాయ శాఖ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో కళ్యాణ మండపం, క్యూలైన్, అన్నదాన ప్రసాదశాల,ఆలయ పరిసర ప్రాంతాల్లో ఐమస్ లైట్లు, ప్రాంగణంలో ఫ్లోరింగ్ ,ఆలయం చుట్టూ ప్రహరీ ,శ్రీ కనుమ పోలేరమ్మ గుడి దగ్గర ప్రహరీ గోడ, నీళ్ళ ట్యాంకు,షాపింగ్ కాంప్లెక్స్, గుడి వద్ద ఆర్చి, ఇరువైపుల రేకల షెడ్డు,గెస్ట్ హౌస్ ,ఫ్లోరింగ్ అభివృద్ధి పనులను రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామస్వామి, శంకర్ బాలాజీ, మఠాధిపతి కుమారుడు వెంకటాద్రి స్వామితో కలిసి పరిశీలించారు. ఇంత వేగంగా అభివృద్ధి పనులు చేసేటువంటి పిట్పర్సన్ శంకర్ బాలాజీని అభినందించారు. ఇంకా మునుముందు అభివృద్ధి పనులను చేసే విధంగా ప్రణాళికను ఏర్పాటు చేస్తున్నామని శంకర బాలాజీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామస్వామికి తెలిపారు.

# నయనానందకరం శ్రీ వీరభద్రుని కళ్యాణం

**చిట్వేలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక పాత చిట్వేలి లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లకు గురువారం ఉదయం ఆలయ పెద్దలు కళ్యాణాన్ని నయనానందకరంగా నిర్వహించారు. మూల విగ్రహాలకు ప్రత్యేక పూజల అనంతరం, తాళ్లపాక గ్రామానికి చెందిన రేనాటి వినాయక రాజకుమారుడు వెంకట సుబ్బరాజు భక్తబృందం గీతాలాపన చేపట్టారు. ఆలయ అర్చకులు మృత్యుంజయ,వేద పండితుల మంత్రోచ్చారణతో 10 గంటల నుంచి ప్రారంభమైన కళ్యాణం వైభవోపేతంగా 1 గంట వరకు జరిగింది. కళ్యాణ ప్రధాన ఘట్టాలను పురోహితులు గొప్పగా వివరించారు. మధ్యాహ్నం ప్రొద్దుటూరికి చెందిన జింక సంజీవ్ కుటుంబ సభ్యులు గొప్ప అన్నదానం నిర్వహించారు. తిరుపతికి చెందిన అడ్వకేట్ బృందం మావిళ్ల. హరీష్, గల్లా. సుదర్శన్ రావు, పిల్ల.ఆనంద్,హిమత్ గిరి, రాజశేఖర్, హరికృష్ణ, దేవరాజులు ఉభయదారులుగా వ్యవహరించారు. టి.భీమ్ సేన్ (హైదరాబాద్), తిరుమల విశ్వనాథం మరియు గ్రామస్థులు ప్రత్యేక ఉభయదారులుగా వ్యహరించారు. కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి స్వామివారి కల్యాణానికి హాజరయ్యారు. ముక్కా ట్రస్ట్ వారు, స్థానిక పోలోపల్లి ఆదర్శ రైతు కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ఆలయానికి చెరో 110016( ఒక లక్ష వేయి పదహార్లు)రూపాయలను వితరణగా ఇచ్చారు. మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణంలో పాల్గొన్నారు. భక్తులందరి సహకారంతో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ సుబ్బరాయుడు మరియు సభ్యులు తెలియపరిచారు.



కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

# వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



మల్లయ్య కొండపై ఊరేగుతున్న మహాశివుడు

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండ మహాశివుని బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం, ఊరేగింపు కని విని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా జరిగింది. రాత్రి కళ్యాణ మండపం నందు శివపార్వతుల కళ్యాణోత్సవం ఈవో మునిరాజా, కొండ కిట్ట, ఉత్తమ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, బేరి శ్రీనివాసులు, తులసీధర్ నాయుడు, ఆధ్వర్యంలో అర్చకులు చింతర్ల మల్లికార్జున స్వామి, ఈశ్వరప్పలు వేలాదిమంది భక్తుల శివనామ స్మరణ మధ్య స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతులను సింహ వాహనంపై ఆలయ మాడవీధుల్లో మల్లయ్య దారుల డమరుకలు, మంగళ వాయిద్యాలు, కళాకారుల నృత్య ప్రదర్శనలు, కోలాటాలు మధ్య పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు కార్యక్రమానికి వేలాదిమంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. బుధవారం ఉదయం స్వామివారికి తెల్లవారుజామున సుప్రభాత సేవ అనంతరం ప్రత్యేక అలంకరణ అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం భక్తులు దర్శనానికి దూసుకు వచ్చారు. ఎస్సై లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు, ఆలయ నిర్వాహక సభ్యుల సహకారం తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా భక్తులు సాఫీగా స్వామివారి దర్శనం చేసుకున్నారు. గౌరమ్మ గుడి, వెలుగు మల్లమ్మ గుడి, వీరన్న గెవి వద్ద పూజలు నిర్వహించారు, కొండపై తాగునీరు, కళ్యాణకట్ట సౌకర్యం సంబంధిత అధికారులు కృషి చేశారు.

# మున్సిపాలిటీ డెవలప్ మెంట్‌పై సమీక్ష సమావేశం



**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27 , ప్రభాత వార్త**

మున్సిపాలిటీ డెవలప్ మ్నెట్ లో భాగంగా నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై గురువారం మునిసిపల్ చైర్మన్ ఛాంబర్ నందు చైర్మన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ డెవలప్మెంట్ కొరకు చేపట్టవలసిన పనులు మరియు పన్నుల వసూళ్ల విధానం, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో వివరించి అందుకు తగిన పరిష్కారాలను సూచించడం జరిగింది. అలాగే డెవలప్మెంట్ పనులు జరిగేటప్పుడు ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షిస్తూ క్వాలిటీ తగ్గకుండా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశానికి మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, డిఈఈ సుమన్ రెడ్డి,మేనేజర్ సుధీర్ ,అసిస్టెంట్ ఇంజనీర్‌లు మహేష్,బాబు మరియు అమెనిటీస్,సెక్రటరీ లు హాజరయ్యారు.

# ఎమ్మెల్యేచే అన్నదాన కార్యక్రమం

**మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

మహాశివరాత్రిని పురస్కరించుకొని రెండవ రోజు గురువారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా శివాలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రూరల్ మండలంలోని వేంపల్లి శివాలయం, మడికయ్యలశివాలయం, రామసముద్రంలోని వాలేశ్వరస్వామి ఆలయం, నిమ్మనపల్లెలోని నేలమల్లేశ్వరస్వామి ఆలయాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో భక్తులు రెండు రోజులు పాటు శివాలయాలకు వెళ్ళి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. శివనామస్మరణలతో ఆలయాలు దద్దరిల్లాయన్నారు. భక్తులకు ఆలయాల వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# హోరాహోరీగా బండలాగుడు పోటీలు

**చాపాడు. ఫిబ్రవరి 27, ప్రభాతవార్త.**

శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన సీనియర్ కేటగిరి వృషభరాజము ల బండలాగుడు పోటీలలో మైదుకూరు పట్టణానికి చెందిన కుర్రా వెంకటేష్ యాదవ్ ఎద్దుల జత ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. బండలాగుడు పోటీలను ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ ప్రారంభించారు. రసవత్తరంగా సాగిన ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి చదిపి రాళ్ల భూపేష్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీతోపాటు, లక్ష్మీ పేట గురివిరెడ్డి,అల్లాడుపల్లె వెంకటేశ్వర రెడ్డి, వీరారెడ్డి, కార్తీక్ రెడ్డి, బద్రి పల్లె సర్పంచ్ భర్త గుత్తి వీరనారాయణ యాదవ్, కిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గంగమ్మ పాలేటమ్మ తిరుణాల



**ముద్దనూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బొందలకుంట గ్రామంలో అంగరంగ వైభవంగా గంగమ్మ పాలేటమ్మ తిరుణాల గురువారం నిర్వహించారు. ప్రతి ఏటా శివ రాత్రి పర్వదినం ముగించుకుని మరుసటి రోజు గంగమ్మ పాలేటమ్మ తిరుణాల నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుంది. అమ్మవారికి ప్రత్యేకలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ముక్కులు తీర్చుకున్నారు. మండల వాసులు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారని అదేవిధంగా బొందల కుంట గ్రామంలోని అతి పురాతమైన శివాలయంకు భారీ సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారని గంగమ్మ ఆలయ పూజారి సుబ్బరాయుడు, బసయ్య తెలిపారు.

# వృషభ వాహనంపై ఊరేగిన సిద్దేశ్వరుడు.



వృషభ వాహనంపై ఊరేగుతున్న పార్వతి పరమేశ్వరులు

**కలకడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

మండలంలోని దేవలంపేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి వృషభ వాహనంపై సిద్దేశ్వరుడు సతీసమేతంగా ఊరేగించినట్లు ఆలయ ధర్మకర్త రవీంద్ర శర్మ తెలిపారు. రంగురంగుల పూలతో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి బళ్లారి డబ్బులు, కీలుగుర్రాలు, గిరిగి డాన్స్ ,డీజిల్ మధ్య డాన్సులు చేస్తూ దేవుడిని దేవళంపేట, ఎర్రయ్యగారి పల్లి, కలకడ పురవీధులలో ఊరేగించినట్టు తెలిపారు. కమ్మ కులస్తులకు కేటాయించిన వృషభ వాహనమును అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు పెట్టడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామికి అర్చనలు అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు విజయ సారధి శర్మ తెలిపారు.

# వైభవంగా ముగిసిన శివపార్వతుల తెప్పోత్సవం



**సుండుపల్లె, పిబ్రవరి 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీ చింతలయ్యగారిపల్లిలో వెలసి ఉన్న శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించి గురువారం అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలోని కోనేరులో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో శివపార్వతులకు ఎంతో ఇష్టమైన తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేల సంఖ్యలో హాజరై శివపార్వతులను దర్శించుకుని మొక్కలు తెచ్చుకుంటారు.

# భక్తిశ్రద్ధలతో త్రిశూల స్నాన ఘట్టం

**పీలేరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**



మహాశివరాత్రి పండుగ సందర్భంగా పీలేరులో శివుడి త్రిశూలానికి స్నాన ఘట్టం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు, త్రిశూలాన్ని నగర సంకీర్తనతో ఊరేగింపుగా స్థానిక మదనపల్లి మార్గంలోని చెన్నకేశవాలయం సమీపాన ఉన్న బడవల వంకకు తీసుకువెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు విరూపాక్షం కుమారస్వామి ఆధ్వర్యంలో అక్కడ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా త్రిశూల స్నాన కార్యక్రమాలను జరిపారు. అనంతరం త్రిశూలం, శివపార్వతుల ఉత్సవ మూర్తులు, నందీశ్వరులతో తిరిగి ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. మార్గం మధ్యలో భక్తులు ఉత్సవమూర్తులకు కాయ, కర్పూరం, పూలు, పండ్లు, ఇత్యాది పూజా సామాగ్రిని సమర్పిస్తూ తమ మొక్కలు తీర్చుకోసాగారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోర్కెలు తీర్చే కూటాలమ్మకు బోనాల సమర్పణ



**సుండుపల్లె, పిబ్రవరి 27, ప్రభాతవార్త :**

భక్తుల కోరికలు తీర్చే బంగారు కల్పవల్లి అయినటువంటి శ్రీ కూటాలమ్మ తల్లికి తిరణాల సందర్భంగా గురువారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మల్లక్కగారిపల్లె గ్రామానికి సమీపాన వెలసిన కూటాలమ్మకు గ్రామ ప్రజలు అందరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేసి బోనాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల వెంట మంగళ వాయిద్యాలతో అమ్మవారి వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# సిల్వర్ మెడల్ సాధించిన కోన విద్యార్థులు

**కె.వి పల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

సిల్వర్ మెడల్‌ను కోన విద్యార్థులు సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు మోడెమ్.చెంగల్ రాయుడు తెలిపారు.ఈనెల 21 నుండి 23 వరకు కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ అండర్ 19 బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా జట్టు ప్రతిభను కనబరిచి రన్నర్ అప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. ఈ జట్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనలో చదివే సాయినాథ్, ముని గణేష్ రాయల్, జితేంద్ర సమీర్ ఖాన్ పాల్గొని సిల్వర్ మెడల్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మోడెమ్.చెంగల్ రాయుడు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన ఆకుల ఝాన్సీ రాణినీ, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరి, నాగముణి నాయక్, రమేష్ కుమార్ రెడ్డి, షౌకత్ అలీ,గఫర్ ఖాన్, నౌషాద్ బేగం, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు